





# సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే:** గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో యూనిసెఫ్, క్యాడ్మీ సహకారంతో స్కూల్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ శివాజీ, కోఆర్డినేటర్ రాధిక అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల వినియోగం, వ్యక్తిగత భద్రత పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం పలు సూచనలు, సలహాలు చేశారు. హెచ్‌ఎం అనిత, మహిళా మండలి ప్రతినిధులు కేశవ తదితరులు పాల్గొన్నారు.

**ఉయ్యూరు, న్యూస్‌టుడే :** ప్రస్తుతం సోషల్ మీడియాను ఎంతో మంది వినియోగిస్తున్న తరుణంలో షేర్ చేసుకోవడం, మనం పంపించే సమాచారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం కామర్స్ ఆచార్యులు డి.సూర్యచంద్రరావు అన్నారు. ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో సోషల్ మీడియా అండ్ యూత్ ఎస్ట్రేటేజ్ రిలేషన్ షిప్ అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో ఉన్న వివిధ వెబ్‌సైట్‌లు, సైబర్ నేరాలపై వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ, కామర్స్ విభాగాధిపతి టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సూర్యచంద్రరావు

దన్నారు. ఎస్ఐటీ, వీఆర్ సిద్ధార్థ

# సోషల్ మీడియాను సక్రమంగా ఉపయోగించుకోవాలి

ఉయ్యూరు, జనవరి 21 : సోషల్ మీడియాను సక్రమంగా వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ కామర్స్ ప్రొఫెసర్ డి. సూర్యచంద్రరావు అన్నారు. సోషల్ మీడియా అండ్ యూత్ ఎన్‌ట్రికేట్ రిలేషన్‌షిప్ అనే అంశంపై ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాలలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ సూర్యచంద్రరావు

ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సోషల్ మీడియా గురించి వివరించారు. సోషల్ మీడియా వలన ప్రయోజనాలు, వివిధ వెబ్‌సైట్‌లు ఉపయోగించేకునే విధానం, సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది. సోషల్ మీడియాలో ఎటువంటి సమాచారం పెట్టకూడదో సవివరంగా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ, కామర్స్ విభాగ అధిపతి టి.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు ఎస్. వసంతరావు, వి.గోపిచంద్, శేఖర్‌బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




Lokal App
MADE IN INDIA
Download now from Google Play
One-stop solution for all your local needs.

శుక్రవారం స్థానిక ఏ. జి అండ్ ఎస్. జి సిద్ధార్థ డిగ్రీ కళాశాల ఉయ్యూరు వాణిజ్య విభాగం అండ్ యూత్ "ఎన్ ఇంటిగ్రేషన్ రిలేషన్ షిప్" అనే అంశం పై అతిధి ఉపన్యాసం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డా. డి సూర్య చంద్రరావు ప్రొఫెసర్ ఇన్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్, కృష్ణా యూనివర్సిటీ వారు ముఖ్య అతిధులుగా విచ్చేసి సోషల్ మీడియా గురించి వివరించారు మరియు వాటి వలన కలుగు ఉపయోగాలు తెలిపారు. సోషల్ మీడియాలో ఉన్న వివిధ వెబ్ సైట్ లను ఎలా ఉపయోగించుకోవాలి, అలాగే సైబర్ క్రైమ్స్ ఎలా జరుగుతాయి మరియు మనం సోషల్ మీడియాలో ఎటువంటి సమాచారాన్ని పెట్టకూడదు అని వివరించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. సత్యనారాయణ, కామర్స్ శాఖాధిపతి డా. టి. వెంకటేశ్వరరావు, అధ్యాపకులు ఎన్. వసంత రావు, వి. గోపీచంద్, శేఖర్ బాబు, ఎ. ఎన్. ఎల్. మనోహరి, కిరణ్ కుమార్, కె. స్వర్ణ లత, పి. మోహన కృష్ణా పాల్గొన్నారు.

Nataraju

21 జన

71 వీక్షించారు



DR. D. SURYA CHANDRA RAO
PROFESOR & DEAN
DEPRTMENT OF COMMERCE AND BUSINESS MANAGEMENT
KRISHNA UNIVERSITY
MACHILIPATANAM

# AG&SGS DEGREE COLLEGE OF ARTS AND SCIENCE
# VUYYURU
## DEPRTMENT OF COMMERCE
## A GUEST LECTURE ON
## SOCIAL MEDIA & yOUTH - AN INTRICATE RELATIONSHIP

BY DR. D. SURYA CHANDRA RAO
PROFESOR & DEAN
DEPRTMENT OF COMMERCE AND BUSINESS MANAGEMENT
KRISHNA UNIVERSITY
MACHILIPATANAM
ON
21-01-2022 , FRIDAY AT 11 A.M.